

2 లో..

ఘనంగా దర్గా హజరత్ ఘఫ్ఫార్ ఖాద్రి రోహి బియా బాని గంధం ఊరేగింపు

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 13 అక్టోబర్ 2025 పేజీలు : 14



# ఎస్సారెస్పీ పేస్- 2కు ఆర్‌డిఆర్ పేరు నామకరణం చేస్తాం

- 24 గంటల్లో జీవో జారీ
- ప్రజలు మెచ్చిన నాయకుడు దామన్న
- కంటికి రెప్పలా కార్యకర్తలను కాపాడుకున్న మహా నాయకుడు
- నమ్మిన సిద్ధాంతం.. మోసిన జెండా కోసం సర్వం త్యాగం చేసిన వ్యక్తి
- దామోదర్ రెడ్డి కుటుంబానికి గాంధీ కుటుంబం అండగా ఉంటుంది
- 50వేల రూపాయలు లేని ఎమ్మెల్యే మందుల సామెల్ కు 50వేల మెజార్టీ వచ్చింది అంటే అది దామోదర్ రెడ్డి కృషి వల్లనే
- దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు
- దామోదర్ రెడ్డి సంతాప సభతో జనసంద్రంగా మారిన తుంగతుర్తి



**తుంగతుర్తి, అక్టోబర్ 12, (ప్రజా జ్యోతి):**

40 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా రెండుసార్లు మంత్రిగా ప్రజా జీవితంలో నమ్మిన కార్యకర్తల కోసం జెండాను మోసిన పార్టీ కోసం సర్వం త్యాగం చేసిన నాయకుడు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అని, నేడు ఆయన సంతాప సభలో మాట్లాడడం మనందరికీ బాధాకర విషయం అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోనీ ఎంతో మంది మినీ స్టేడియంలో నిర్వహించిన మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం, రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మాజీ హెూంమంత్రి కుందూరు జానారెడ్డి తో పాటు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ముందుగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి,మంత్రులుమాట్లాడుతూ... ఆర్డీఆర్ కుటుంబంతో మాకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని ఆనాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం, నల్గొండ జిల్లాలో పేద బడుగు బలహీన వర్గాల అవసరాలు తీర్చడానికి అహర్నిశలు కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ అంటేనే ఆర్డిఆర్ ఆర్ డి ఆర్ ...మిగతా 2లో

# నిరుపేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి...!

## - మాజీ ఎమ్మెల్యే జూలకంటి



2

# గుమ్మల మోహన్ రెడ్డికే డిసిసి ఇవ్వాలి

**ఏఐసీసీ నేత విశ్వరంజన్ మహంతికి వెళ్ళు వెత్తిన వినతి పత్రాలు**

**డిసిసి ఎంపికపై రెండో రోజు కొనసాగిన ప్రజా అభిప్రాయ సేకరణ**

**నల్గొండ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**

నల్లగొండ డిసిసి అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో భాగంగా ఏఐసీసీ మాజీ సెక్రటరీ బిశ్వరంజన్ మహంతి, అబ్జర్వర్లు సుబ్రహ్మణ్యం, ఇంద్రకరణ్ రెడ్డిలు రెండవ రోజు ఆదివారం సాయి కృష్ణ రెసిడెన్సీలో నల్గొండ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ నాయకుల అభిప్రాయాలను తీసుకున్నారు. ముఖాముఖి అభిప్రాయాలతో పాటు ఒక్కొక్కరి కలిసి అభిప్రాయాలను కూడా తీసుకున్నారు. బ్లాక్ కాంగ్రెస్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్లు అందరూ కూడా ఏకాభిప్రాయంతో డిసిసి అధ్యక్ష పదవిని గుమ్మల మోహన్ రెడ్డికే ఇవ్వాలని కోరారు. అబ్జర్వర్లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్



జూపూడి రమేష్, ఆర్టిఏ డైరెక్టర్ కుసుకుంట్ల రాజిరెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బరూప, మాజీ కౌన్సిలర్లు ఖయ్యూం బేగ్, ఇబ్రహీం, సమద్, కర్ణాకర్ రెడ్డి, బాబా, వేణుగోపాల్ రెడ్డి, ఆమీర్, బొజ్జ శంకర్, కత్తుల కోటి, జూలకంటి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మామిడి కార్తీక్, గోలి నాగరాజు, జాంగిర్, బాబా, దుబ్బా అశోక్ సుందర్, బోగరి రామకృష్ణ, చింత యాదగిరి, కొప్పు నవీన్ గౌడ్, ఉప్పునూతల వెంకన్న, వెంకట్రెడ్డి ,ఈశ్వర్, గోపాల్, వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దర్గా హజరత్ ఘఫ్ఫార్ ఖాద్రి రోహి బియా బాని గంధం ఊరేగింపు



భువనగిరి,అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణంలోని స్థానిక హైదరాబాద్ చౌరస్తా వద్ద గల దర్గా,హాజరత్ గఫ్ఫార్ ఖాద్రీ ఊర్ఫ్ బియబాని 46వ ఉర్సు ఉత్సవాలు ప్రారంభమైనవి. సాయంత్రం 6 గంటలకు ఖాజి మోహల్ల దర్గా సజ్జద నషీన్ ఆంజద్ బియాబానీ ఇంటి వద్ద నుంచి భక్తి శ్రద్ద లతో గంధం ఊరేగింపు డబ్బు,వాయి ద్యాలతో రఫాయి,ఫఖీర్ విన్యాసాలతో నాతే షరీఫ్ పఠిస్తు, ప్రారంభమై సమద్, చౌరస్తా జలీల్ పుర మీదుగా, హైదరాబాద్ చౌరస్తా నుంచి ఈద్గాలోని దర్గా వరకు కొనసాగింది. అనంతరం దర్గా వద్ద పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థన చేశారు. రాత్రి 8 గంటలకు,సజ్జాద నషిన్ ఇంటి వద్ద అన్నదాన కార్యక్రమం అనంతరం ఖవ్వాలి, ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎండీ అబ్దుల్ సమీ ఎండీ అఫ్జల్ బియాబాని ఎండీ ఇఫ్తేఖార్ వక్స్ ప్రొటెక్షన్ కమెటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి...!

– మాజీ ఎమ్మెల్యే జూలకంటి

మిర్యాలగూడ,అక్టోబర్12,( ప్రజాజ్యోతి ): పేదోళ్ల జోలికి వస్తే ఊరుకోబోమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హెచ్చరించారు. ఆదివారం మిర్యాలగూడపట్టణంలోని తాళ్లగడ్డ ఇందిరమ్మ కాలనీలలో ఆయన పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధి వీధినా తిరుగుతూ కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందులను నేరుగా పరిశీలించారు. పలు సమస్యలను కాలనీ ప్రజలు జూలకంటి దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన తాళ్లగడ్డ ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు డ్రైనేజీ వీధి దీపాలు లేక ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారని రాత్రి వేళలో అందకారంలో కాలం వెలదీస్తున్నారని తెలిపారు. మట్టి రోడ్లు గుంతల పడి ఉందని వర్షాలు వచ్చినప్పుడు బురద మయంగా మారి కనీసం నడిచే విధంగా లేదన్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురికి నీరు అంతా రోడ్లపై వచ్చి చేరుతుందని దీనివల్ల ప్రజల్లో తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారనితెలిపారు. తాళ్లగడ్డలోని మల్లెతోట ప్రభుత్వ స్థలంను కొందరు ఆక్రమించుకొనినిరుపేదలకు అమ్మారని,అట్టి భూమి ప్రభుత్వ భూమి అని ఇప్పుడు ప్రభుత్వం అధికారులు పేదలను ఖాళీ చేయించాలని చూస్తున్నారని అది సరికాదన్నారు. పేదలకు ఇండ్లు ఇండస్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని, అలా ఇవ్వని పక్షంలో నీడ కోసం పేదలు అష్ట కష్టాలు పడి కూడబెట్టుకున్న డబ్బులతో భూమిని కొనుగోలు చేసుకుని ఇల్లు నిర్మించుకుంటే ఇప్పుడు వాటిని స్వాధీనం చేసుకుంటామనిఅధికారులు చెబుతున్నారని తెలిపారు. అలా చేసి పేదలకు అన్యాయం చేస్తే ఊరుకోబోమని పేదల పక్షాన ఎర్రజెండా పోరాటాలు సాగిస్తుందని తెలిపారు. ఇల్లునిర్మించుకున్న పేదలుభయపడాల్సిన అవసరం లేదని మీ వెంట ఎర్రజెండా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం,అధికారులు పేదల జోలికి వెళ్లకుండా వారికి వెంటనే పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, కెవిపిఎస్ జిల్లా నాయకుడు కోడి రెక్క మల్లయ్య, ఐద్వా జిల్లా నాయకురాలు అరుణ, శాఖ కార్యదర్శి కరీం, సహాయ కార్యదర్శి జహంగీర్, రామారావు, వెంకటేశ్వర్లు, కోల వెంకటేశ్వర్లు, వీరేందర్, పున్నమ్మ, నాగమణి, సైదమ్మ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ పేస్- 2 కు ఆర్ డి ఆర్ పేరు నామకరణం చేస్తాం




(మొదటి పేజీ తరువాయి)

అంటేనే కాంగ్రెస్ అనే విధంగా ప్రజల సంక్షేమం కోసం పాటు పడ్డారని అన్నారు. యువజన కాంగ్రెస్ నాయకులుగా 1985లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తన ప్రస్తానని ప్రారంభించి మొదటిసారి ఎమ్మెల్యే గా గెలిచిన వ్యక్తి దామోదర్ రెడ్డి అని అన్నారు. యువత రాజకీయాల్లోకి రావడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. నాడు శాసనసభ పక్ష నేతగా నేను మొదలుపెట్టిన పీపుల్స్ మార్చ్ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు వచ్చిన సందర్భంలో తన వయస్సును ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా నా అడుగులు అడుగు వేస్తూ ఆ యాత్ర జిల్లా దాటే అంతవరకు తన వెన్నంటి ఉన్న మహా నాయకుడు అని ఉపముఖ్యమంత్రి బట్టి గుర్తు చేశారు. ఎస్సారెస్పీ నీళ్ల కోసం కార్యకర్తలను వెంటబెట్టుకొని వెళ్ళి రక్త తర్పణం చేసిన మహా నాయకుడు దామోదర్ రెడ్డి అని కొనియాడారు. అలాంటి వ్యక్తి పేరు ఎస్సారెస్పీ కాల్వకు నామకరణం చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిపాదించగా, దానిని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. ఎస్సారెస్పీ కాలువలు అసంపూర్తిగా ఉండడంతో ఎన్నో పర్యాయాలు వాటిని పూర్తిచేయాలని దామోదర్ రెడ్డి తమ దృష్టికి తీసుకువచ్చారని తన ఆశయాలకు అనుగుణంగా ఎస్సారెస్పీ కాలువల పూడికతీత ను త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రైతు కష్టాలను ఎరిగి సాగునీటి ప్రాముఖ్యతను గ్రహించి ఈ ప్రాంతం ఎడారిగా మారకుండా ఉండడానికి ఎస్సారెస్పీ జలాల కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. దామోదర్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. వి.హనుమంతరావు మాట్లాడుతూ..ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆ కుటుంబాన్నీ ఆదుకోవడానికి ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి కుమారున్ని ముఖ్యమంత్రి చేతుల్లో పెట్టి మున్ముందు రాజకీయంగా ఆదుకోవాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎంపీ




రఘువీరారెడ్డి, డిప్యూటీ స్పీకర్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్,ఎమ్మెల్యేలు మందుల సామెల్, ఉత్తం పద్మావతి వేముల వీరేశం, కూనంనేని సాంబశివరావు, మట్ట రామయ్య దయానంద్, కోరం కనకయ్య, బత్తుల లక్ష్మారెడ్డి, బాలు నాయక్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్ ,శంకర్ నాయక్, నెలికంటి సత్యం, కార్పొరేషన్ చైర్మన్ లు పటేల్ రమేష్ రెడ్డి, బెల్లయ్య నాయక్, పాల్వాయి రజిని, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్,వంశీ చందర్ రెడ్డి, సంకేపల్లి సుధీర్ రెడ్డి, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వేణా రెడ్డి,పోతు భాస్కర్, మహిళ కమిటీ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా , మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ,తెలంగాణ ల మధ్య వివాదానికి కేంద్రం కుట్ర

## భనకచర్లకు సహకరించాలని కేంద్రం లేఖ పట్ల ఖండన

## బీసీ బిల్లు పోరాటానికి సిపిఎం మద్దతు

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ





**మిర్యాలగూడ, అక్టోబర్ 12,( ప్రజాజ్యోతి ):**

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాన్ని సృష్టించి రాజకీయంగా లబ్ది పొందాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆరోపించారు. ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో బృందావన్ గార్డెన్ లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ సతీమణి సుమిత్ర భాయ్ సంతాప సభలో ఆయన పాల్గొన్నారు. అనంతరం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ఎండి అబ్బాస్ లతో కలిసి విలేకరులతోమాట్లాడుతూ బనకచర్లవిషయంలో ఏపీ ప్రభుత్వానికి సహకరించాలని తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం లేఖ రాయడం పట్ల తీవ్రంగా ఖండించారు.ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచి, బనకచర్ల నిర్మించడం వల్ల తెలంగాణకు తీరని అన్యాయంజరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని తెలంగాణ ప్రభుత్వం అడ్డుకోవాల న్నారు.42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్, బిల్లు,జీవో రద్దుకు ప్రయత్నించిందనిధ్వజమెత్తారు.తెలంగాణలో ఉన్న ఆరుగురు బిజెపి ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఇక్కడ బీసీలకు అనుకూలంగానే మాట్లాడుతూనే కేంద్రంలో వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బీసీ బిల్లు అమలు కాకుండా కేంద్రం అడ్డుపడుతుందని దానికి నైతిక బాధ్యత వహించి 6 గురు ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ బీసీ బిల్లు అమలు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, దీనికోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో చేసే న్యాయ పోరాటానికి తమ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు. బీసీ బిల్లును అడ్డుకుంటున్న బిజెపి కి భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని క్షేత్రస్థాయిలో బిజెపి నాయకులను ఓడించి బుద్ధి చెప్పాలని కోరారు. మెదక్ జిల్లాలో కూలీ మహిళా పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హనుమకొండలో నకిలీ రైతులు భూమి లేకుండా ధాన్యం అమ్ముకపోయిన ప్రభుత్వ సొమ్ము కోటి 86 లక్షలు కాజేశారని,ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని వాటిలో ఏ ఒక్కటి సక్రమంగా అమలు కావటం లేదని ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు. లేకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడు తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల, సయ్యద్ హాసం,వీరేపల్లివెంకటేశ్వర్లు, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రవి నాయక్, వినోద్ నాయక్ శశిధర్ రెడ్డి, పరుశురాము లు,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**నార్కట్ పల్లి, అక్టోబర్ 12**

తాజా( మాజీ )ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి పుట్టినరోజున తన ముఖ్యనేతలు తనమీద అభిమానంతో నిరుపేదలకు నిస్సహాయులకు బిక్షటన చేసేవారికి 100మంది అన్నదానం జరిపించారు. చిట్యాల రవిచంద్ర మాట్లాడుతూ..సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ఎంపీపీ గా వున్నపుడు నిరుపేదలకు ఎన్నో మంచి పనులు చేశారు, పేదల పక్షాన నిలపడిన నాయకుడు నరేందర్ రెడ్డి, అతని పుట్టినరోజున మనం స్వచ్ఛంద సంస్థ లో అన్నదానం జరిపించటం చాలా సంతోషంగా ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో చిట్యాల రవిచంద్ర, వడ్డేపల్లి నాగరాజు, ఎస్.కె జానీ భాషపాక, పెరమళ్ళ రవి మల్లేష్, జిట్టా శంకర్,మంద రవి, లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప కోవెలలో 6వ రోజు జరిగిన అన్న ప్రసాద వితరణ



**అనంతగిరి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని తెలంగాణ శబరిమల గా పేరొందిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్యాన్నదానం 6వ రోజు సైతం ఘనంగా కొనసాగింది.అయ్యప్ప దీక్ష చేపట్టిన 300 మంది స్వాములు అన్న ప్రసాద వితరణ బిక్ష స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు నిత్య అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి ఆశీస్సులకు పాత్రులు కావాలని కోరారు. అన్నదానానికి దాతలుగా వ్యవహరిస్తున్న వారిపై స్వామి వారి కరుణ కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. 58 రోజులపాటు జరిగే ఈ అన్న ప్రసాద వితరణకు దాతలు ఎవరైనా ఉంటే సహకరించవలసిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గాదం లింగయ్య, ఐతనబోయిన వెంకటేశ్వర్లు,పి.నరసింహారావు,అల్లెబోయిన రాము,గాదం శీను,లింగయ్య ,యరసాని రవి,వంటి కృష్ణయ్య, కత్తిమాల మధు, సంగబోయిన ఉపేందర్,సీహెచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఎదగాలి :- మేడి హరికృష్ణ ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్

నార్కట్ పల్లి, అక్టోబర్ 12 ( ప్రజా జ్యోతి ):

యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూసే సమయాన్ని వృధా చేయకుండా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుకునేందుకు కృషి చేయాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ అన్నారు. నార్కట్ పల్లి మండల కేంద్రంలోని యువకుడు ఏ. శ్రీశైలం ఏర్పాటుచేసిన వెన్నెల డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ యువకులు వ్యాపార రంగంలోకి దిగి స్వశక్తి తో ఎదగాలని అన్నారు.




# సుమిత్ర బాయి మరణం పార్టీకి తీరని లోటు

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, తమ్మినేని వీరభద్రం

**మిర్యాలగూడ, అక్టోబర్ 12,( ప్రజాజ్యోతి ):**

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ సతీమణి, సిపిఎం నాయకురాలు సుమిత్ర బాయి మరణం పార్టీకి తీరని లోటని, ఆమె ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్,ఎండి అబ్బాస్ డీజే నరసింహారావులు అన్నారు.ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని బృందావన్ గార్డెన్ లో జరిగిన సుమిత్రబాయి సంతాప సభ లో వారు పాల్గొన్నారు. సుమిత్ర బాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి సిపిఎం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాసం, కందాల ప్రమీల, వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్ వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, పరుశురాము లు, అయూబ్, వరలక్ష్మి, రాగిరెడ్డి మంగారెడ్డి, సూర్యాపేట జిల్లా సిపిఎం నాయకులు పారేపల్లి మోహన్ రావు, వెంకట్ రెడ్డి, అనంత ప్రకాష్ అరుణ, గోవర్ధన, ఊర్మిళ, టిడిపి రాష్ట్ర నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఏం సీపీఐయు నాయకులు కాశి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దైద సత్యం తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ రాష్ట్ర నేత చలమల కృష్ణారెడ్డి పదివేల ఆర్థిక సాయం

**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 12, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఏనుగు భారతమ్మ ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల కృష్ణారెడ్డి ఆదివారం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఏనుగు భారతమ్మ మరణ వార్తను తెలుసుకున్న చలమల కృష్ణారెడ్డి విచారం వ్యక్తం చేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాసమల్ల యాదయ్య, గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు చిలువేరు నరసింహ, సీనియర్ నాయకులు చెక్క నరసింహ, బైకని నరేందర్ యాదవ్, మీనుగు గోపాల్, చింతల లింగస్వామి, బోయ దుర్గయ్య, కుటుంబ సభ్యులు ఏనుగు శ్రీను,



ఏనుగు మోహన్, ఏనుగు లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో వర్క్ షాప్ సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు భోగ చంద్రశేఖర్**

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)**

ఈనెల 14న యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సోనీ ఫోటో వర్క్ షాప్ ని జిల్లా వ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్లు ఈ కార్యక్రమానికి హాజరై సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు భోగ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో



ఆదివారం ఆయన మాట్లాడుతూ రోజురోజుకు మారుతున్న ఫోటో టెక్నాలజీని జిల్లా ఫోటోగ్రాఫర్స్ కోసం విజ్ఞానం పెంచే విధంగా సోనీ కంపెనీ ఆధ్వర్యంలో భువనగిరి లోని హెూటల్ చాణక్య గ్రాండ్, బంకెట్ హాల్లో ఉదయం 10 నుండి 4 గంటల వరకు వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫోటో ప్రపంచంలో మారుతున్న సాంకేతికను అలవర్చుకొని చేసుకునే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షుడు హుస్సేన్, ప్రధాన కార్యదర్శి సిరి రవి, కోశాధికారి భీమిడి మాధవరెడ్డితో పాటు ముఖ్య నాయకులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాని విజయవంతం చేయాలని కోరారు.

# త్రిబుల్ ఆర్ భూబాధితుల అక్రమ అరెస్టుల్ని ఖండించి ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

**వలిగొండ అక్టోబర్ 12(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

వలిగొండ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట జిల్లా పర్యటన సందర్భంగా చౌటుప్పల్ ప్రాంతంలోని త్రిబుల్ ఆర్ భూబాధితులని అక్రమ అరెస్టు చేయడాన్ని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి తీవ్రంగా కండించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను మారుస్తామని అనేక మాయ మాటలు చెప్పి నేడు చిన్న సన్నకారు రైతుల నుండి అక్రమంగా భూమిని గుంజుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. ఓ ఆర్ ఆర్ రోడ్డు నుండి 40 కిలోమీటర్ల పరిధిలో భూములు తీసుకుంటామని చెప్పి నేడు 28 కిలోమీటర్లకు కుదించడం వల్ల చౌటుప్పల్,భువనగిరి, సంగారెడ్డి మున్సిపాలిటీలు ముక్కలుగా మారుతున్నాయని కార్పొరేట్ ఫార్మా కంపెనీల యాజమాన్యానికి కొమ్ముకాస్తూ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రజలందరూ ఖండించాలని అన్నారు. ప్రభుత్వం త్రిబుల్ ఆర్ రైతులను భయపెట్టీ అక్రమ అరెస్టులు చేసి రైతాంగ ఉద్యమాన్ని ఆపలేరని, భూ నిర్వాసితులకు సిపిఎం మరియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాలు అండగా నిలిచి ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తగ్గి భూ నిర్వాసితులతో వెంటనే చర్చలు జరపాలని అలైన్మెంట్ ను మార్చాలని, ఈరోజు అక్రమ అరెస్టు చేసిన త్రిబుల్ ఆర్ బాధితులందరినీ వెంటనే బేషరత్ గా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# శివాజీ యూత్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

**చౌటుప్పల్, అక్టోబర్ 12 ( ప్రజా జ్యోతి ) :**

చౌటుప్పల్ పట్టణంలోని శివాజీ యూత్ అధ్యక్షులు గుజ్జుల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణంలో 20 మంది నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణంలో గత 45 సంవత్సరాల నుంచి శివాజీ యూత్ ఆధ్వర్యంలో పలు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ శివాజీ యూత్ ప్రజల ప్రశంసలు పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, యూత్ గౌరవ అధ్యక్షులు ఊడుగు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి ఆనమోని%శ్రీ% గోవిందరాజు, శివాజీ యూత్ సభ్యులు, మాజీ గ్రంథాలయం చైర్మన్ ఊడుగు మల్లేశం గౌడ్, న్యాయవాదులు తాడురి పరమేశ్, జక్కర్తి శేఖర్, రాజాపేట అశోక్, అమృతం వెంకటేశం, కాసుల వెంకటేశం, అచ్చిని గణేశ్, పోలోజు భాస్కరాచారి, బొడ్డు రాజిరెడ్డి, బత్తుల సారధి తదితరులు పాల్గొన్నారు.



# బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తని పరామర్శించిన కోదాడ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్.



**నడిగూడెం ,అక్టోబర్ 12 ,ప్రజా జ్యోతి:**

మండల కేంద్రానికి చెందిన కన్నబోయిన వీరబాబు ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి రెండు కాళ్లకు దెబ్బలు తగలడంతో విషయం తెలుసుకున్న కోదాడ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదివారం పరామర్శించారు. వారి కుటుంబానికి భరోసా గా ఉంటానని హామీ ఇచ్చారు. కుటుంబానికి ఎల్లప్పుడు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటాదని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్. మేకల వీరబాబు. జలీల్ పుట్టపాక ఉదయ్. గుండు శ్రీనివాస్. ఎస్.కె మూలాన. కన్నెబోయిన మురళీకృష్ణ. గంటె పంగు సైదులు పోలంపల్లి వెంకటేశ్వర్లు ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు నవీన్ పాల్గొన్నారు.

# నాగమ్మ మృతి

**త్రిపురారం అక్టోబర్ 12( ప్రజా జ్యోతి )**

త్రిపురారం మండల కేంద్రంలోని కంప సాగర్ గ్రామానికి చెందిన కామాళ్ళ నాగమ్మ గారు మృతి చెందడం జరిగింది. ఈవిషయాన్ని తెలుసుకున్న కొండ భాస్కర్ గారు గ్రామ పెద్దలతో కలిసి వారి ఇంటికి వెళ్ళి వారి యొక్క కుమారున్ని కామాళ్ళ వెంకట్రాములు గారిని పరామర్శించి



వారికి ? 5000/-రూపాయలు 50%ఖస్త్ర% బియ్యం అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా గ్రామ పెద్దలు యనమల్ల వెంకన్న, యనమల్ల లక్ష్మయ్య, యనమల్ల వెంకటయ్య, సంద్రాల లింగయ్య ,అవిరెండ్ల మైసయ్య, ఆవుల జానయ్య, వల్లపు వెంకటయ్య, నల్లబోతు కృష్ణయ్య, పరంగి నాగరాజు, యల్లావుల మహేష్,మేదరి శ్రీను, మామిడి వెంకన్న, మైనం నాగేంద్రర్, సిగపట్ల రమేష్, అదిముళ్ళ కోటయ్య, బొడ్డుపల్లి సతీష్, సింగం సైదులు,మేదరి సైదులు, ఇరుగు సైదులు,బోజ్జ సోమయ్య, అవిరెండ్ల జానయ్య,అవిరెండ్ల రవి,అవిరెండ్ల జానయ్య, అవిరెండ్ల గోవర్ధన్, అవిరెండ్ల ఓంకారం, మైనం సంపత్, మరియు పాల్గొన్నారు...

# పైళ్ల పెంటయ్య కుటుంబానికి కె హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం



**ఆత్మకూర్ ఎం, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):**

ఆత్మకూరు పట్టణ కేంద్రానికి చెందిన పైళ్ల పెంటయ్య అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, కె హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బిసి చందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, ఆత్మకూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోరే వెంకన్న, నాయకులు కోరే బిక్షపతి, గడ్డం దశరథ, కొండపల్లి అబ్బ సాయిలు, నాతి రాజు, ఎలిమినేటి ఎల్లెందర్ స్వామి, పంజాల కృష్ణమూర్తి సత్తయ్య లక్ష్మణ్ లింగయ్య మురళి హైమద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

**గరిడేపల్లి,అక్టోబర్ 12,(ప్రజా జ్యోతి):**




మండల కేంద్రమైన గరిడేపల్లిలోని గుండాలమ్మ దేవాలయం సమీపంలో యూటర్న్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వృద్ధుడు మృతి చెందాడు. గరిడేపల్లికి చెందిన బొంత సైదిరెడ్డి (75) అనే వ్యక్తి బంధువుల శుభకార్యం సందర్భంగా గరిడేపల్లి నుంచి పొనుగోడు రోడ్డులో ఉన్న ఫంక్షన్ హాల్ కి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.గరిడేపల్లి నుంచి ఫంక్షన్ కి మోటార్ సైకిల్ పై వెళుతున్న సైదిరెడ్డిని ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు ఢీకొనడంతో సైదిరెడ్డికి తీవ్ర గాయాల య్యాయి.గాయపడిన సైదిరెడ్డిని ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ తెలిపారు.ఈ విషయంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పచెప్పినట్లు ఆయన వివరించారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

హాలియా,అక్టోబర్12(ప్రజా జ్యోతి) :



ఆర్థిక సమస్యలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కొత్తపల్లిలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి గ్రామానికి చెందిన పాతనబోయిన నవీన్ (30) స్థానికంగా బాలాజీ రైస్ మిల్లు లో డ్రైవర్ గా పనిచేస్తూన్నారు.కాగా ఆర్థిక సమస్యలతో మానసికంగా బాధపడుతూ మనస్థాపానికి గురై రాత్రి తన ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మ హత్యకు పాల్పడినట్లు ఎస్ ఐ.సాయి ప్రశాంత్ తెలిపారు.మృతుడు కొన్నేళ్లుగా బాలాజీ రైస్ మిల్ లో డ్రైవర్ గా పనిచేస్తున్నారు.ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతూ మానసికంగా కుంగిపోయి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారు. మృతునికి తల్లిదండ్రులు సోదరుడు ఉన్నారు. మృతుడి సోదరుడు పాతన బోయిన కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కమలా నెహ్రూ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ.సాయి ప్రశాంత్ తెలిపారు.

# శ్రీలక్ష్మిపవన్ ఎలక్ట్రికల్స్ గోడౌన్ లో భారీ అగ్నిప్రమాదం







## సుమారు 50 లక్షల ఆస్తి నష్టం

### పక్కనే పెట్రోల్ బంక్ తప్పిన పెను ప్రమాదం

**మిర్యాలగూడ, అక్టోబర్ 12,( ప్రజాజ్యోతి ):**




మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేటలో ఆదివారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. తుమ్మల గోవర్ధన్ రెడ్డికి చెందిన శ్రీ లక్ష్మి పవన్ ఎలక్ట్రికల్స్, విజయలక్ష్మి ఆటోమోటివ్స్ గోడౌన్లలో అకస్మాత్తుగా మంటలు ఎగిసిపడి ఎలక్ట్రికల్, ఆటోమోటివ్స్ పరికరాలు దగ్ధమైపోయాయి. ఎలక్ట్రికల్ సామాగ్రి విక్రయాలలో మిర్యాలగూడలో అతిపెద్ద దుకాణదారుగా శ్రీ లక్ష్మి పవన్ వారు ఉన్నారు. దీనితోపాటు రాయల్ ఎన్ఫీల్డ్ డీలర్ గా విజయలక్ష్మి ఆటోమేటివ్స్ నడుపుతున్నారు. వాటికి సంబంధించిన భారీ సామాగ్రి గోడౌన్లో నిలువ చేసినట్లు సమాచారం. సమీపంలో ఉన్న హెచ్ పి పెట్రోల్ బంక్ సిబ్బంది గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వెంటనే అక్కడికి చేరుకున్న ఫైర్ ఇంజన్ అధికారులు, సిబ్బంది దాదాపు మూడు గంటలకు కష్టపడి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సమీపంలో పెట్రోల్ బంక్ ఉండటం, ఆదివారం కావడంతో సిబ్బంది ఎవరూ లేకపోవడం తో పెను ప్రమాదం తప్పినట్లు అయ్యింది.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన అగ్నిప్రమాదంసంభవించినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు 35 లక్షల మేర ఎలక్ట్రికల్ సామాగ్రి, సుమారు 15 లక్షల రాయల్ ఎన్ఫీల్డ్ సంబంధించిన విడిభాగాలు మొత్తంగా సుమారు 50 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిఉంటుందని షాపు యజమాని వెల్లడిస్తున్నారు.

# బీసీ రిజర్వేషన్ల నిలుపుదల పై నల్ల బ్యాడ్జీ లతో నిరసన

**మిర్యాలగూడ, అక్టోబర్ 12,( ప్రజాజ్యోతి ):**

బీసీ లకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ లను నిలుపుదల చేయడాన్ని నిరసిస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడ లో జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీ ల తో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ లుమాట్లాడుతూ బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు నిలుపదల చేయడం దురదృష్టకరం అన్నారు.రాజ్యాంగపరంగా బీసీ లకు రిజర్వేషన్లు కల్పించే వరకు జేఏసీ ఆధ్వర్యం లో ప్రత్యేక కార్యాచరణ ప్రకటించి ఉద్యమిస్తామనిఅన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తిరుమలగిరి అశోక్,కోలా సైదులు ముదిరాజ్, చేగొండి మురళి యాదవ్, దాసరాజు జయరాజ్, నల్లగంత ులనాగభూషణం గుడిపాటి కోటయ్య, నాయుడు,భాస్కర్,నేతి సత్యనారాయణ ,తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 14న బుద్ధవనం లో ధమ్మ విజయోత్సవ వేడుకలు

## ఆచార్య నాగార్జునుడు నడయాడిన ప్రదేశంలో అత్యంత వైభవంగా వేడుకల నిర్వహణ

## బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య




**నాగార్జునసాగర్ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**

బుద్ధవనంలో దమ్మ విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు బుద్ధవనం ప్రత్యేక అధికారి లక్ష్మయ్య ఆదివారం వెల్లడించారు ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం నాగార్జునసాగర్ బుద్ధ వనములో తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో అత్యంత వైభవంగా ధమ్మ విజయోత్సవ వేడుకలు ఈనెల14 న ఉదయం సుమారు11 గంటల సమయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు, దమ్మ విజయోత్సవ వేడుకలకు ప్రొ.మహేష్ దియోకర్,పూణెయూ నివర్సిటీ,సభ్యులు,మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రొ.ఖాజా ఆల్తాఫ్ హుస్సేన్,ప్రొ.కె.ముత్యంరెడ్డి మహిళా కళాశాల హైదరాబాద్ మాధవి లత,బౌద్ధ భిక్షువులు,పండితులు, విద్యార్థులు మరియు బౌద్ధ అభిమానులు ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొంటారు

# రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### - అధ్యక్షునిగా సూర్కంటి అనుప్ రెడ్డి





**చౌటుప్పల్, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) :**

చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామ రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుర్కంటి అనూప్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా జక్క యాదిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దోనూరి కిరణ్ కుమార్ రెడ్డి, కోశాధికారిగా బల్గురు సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా వరకాంతం ప్రశాంత్ రెడ్డి, గౌరవ సలహాదారులుగా సూర్కంటి మోహన్ రెడ్డి, దోనూరి జనార్దన్ రెడ్డి, వరకాంతం జంగారెడ్డి, సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, బసిరెడ్డి మహేందర్ రెడ్డి, వరకాంతం రంగారెడ్డి, సుర్కంటి సత్తిరెడ్డి, సుర్కంటి రవీందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఏనుగు నరసింహ్మ రెడ్డి, పినింటి రాజశేఖర్ రెడ్డి, తుమ్మల సాయి కుమార్ రెడ్డి, వరకాంతం ప్రమోద్ రెడ్డి, ఏనుగు కుశల్ రెడ్డి లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అనూప్ రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో రెడ్డి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# నిస్వార్థ సామాజిక సేవే లక్ష్యం

చింతలపాలెం అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) : చింత్రియాల పునరావాస గ్రామంలోని ఎస్సీ కాలనీలో గత కొంతకాలంగా నీటి కొరతతో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. ఈ విషయం అమెరికాలోని చికాగో నగరంలో నివసిస్తూ సామాజిక సేవకుడిగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ముస్లిం మతపెద్దలు సయ్యద్ ఖలీల్ పాషా ఖాద్రి, ఆయన కుమారుడు నవీద్ పాషా ఖాద్రి దృష్టికి చేరింది. జనం ఇబ్బంది పడుతున్న విషయాన్ని షేక్ అల్లాభక్షు వివరించడంతో వారు వెంటనే స్పందించి అక్కడ బోర్‌వెల్ త్రవ్వించి, నీటి ట్యాంక్ ఏర్పాటు చేయించారు. దీంతో ఆదివారం ఆ ట్యాంకును ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్లాభక్షు మాట్లాడుతూ, “సయ్యద్ ఖలీల్ పాషా ఖాద్రి, నవీద్ పాషా ఖాద్రి కులమత, రాజకీయ భేదాలు లేకుండా పుట్టిన నేలకే తిరిగి సాయం చేస్తున్నారు. పేదింటి ఆడపిల్లల వివాహాలు, మసీదుల అభివృద్ధి, నీటి కొరత సమస్యల పరిష్కారం వంటి పలు సేవా కార్యక్రమాలు వారు చేపడుతున్నారు” అని అన్నారు. నీటి కొరతను తొలగించినందుకు చింత్రియాల ఎస్సీ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగులు, ఉంగరాల సైదా, మౌలానా, సలోమాన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# సామాన్యుడికి కొండంత ధైర్యం ఆర్ టి ఐ

### యాక్టివిస్ట్ ఉబ్బని రాజు

**నల్గొండ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**



సమాచార హక్కుచట్టం (ఆర్టీఐ) సామాన్యుడికి కొండంత ధైర్యమని ఆర్ టి ఐ యాక్టివిస్ట్ ఉబ్బని రాజు అన్నారు ,ఆదివారం జిల్లా కేంద్రం లో విలేకరుల తో మాట్లాడుతు.. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి నేటికి 20 సంవత్సరాల అవుతుందని, పారదర్శకమైన పాలనకు ఆర్టీఐ ఉపయోగపడుతుందని, ప్రజలకు జవాబుదారిగా ఉండే ప్రభుత్వ పాలనలో ఎలాంటి రహస్యాలు ఉండకూడదని, టీజీఐసి. కేసులు పెండింగ్ తగ్గించడానికి కృషి చేయడం తో పాటు గ్రామ స్థాయి లో కూడా ఆర్ టి ఐ పై అవగాహన కల్పించాలని, ఏదొక చట్టం మాత్రమే కాదని, పాలనలో పౌరులు కూడా భాగస్వామ్యం కావాలని ఈ చట్టాన్ని వ్యక్తి గత అవసరాలకు కాకుండా సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించాలని అన్నారు. ఏటా లక్ష మంది సమాచారం కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని, ఆర్ టి ఐ దరఖాస్తులను సమర్ధవంతంగా పరిస్కరించేందుకు పి ఐ ఓ లు, కమిషనర్ లు సమర్ధవంతంగా కృషి చేయాలనీ అన్నారు.

# మాజీ మంత్రి ఆర్ డి ఆర్ దశదిన కర్మ కు హాజరైన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే



**తుంగతుర్తి, అక్టోబర్ 12, (ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో ఆదివారం జరిగిన మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి దశదిన కర్మకు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ హాజరయ్యారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బూడిద బిక్షమయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రజకులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి

మఠంపల్లి అక్టోబర్ 12(ప్రజాజ్యోతి)

రజక కులస్తులు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది రాణించాలని హుజూర్ నగర్ మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్,రజక ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కోఆర్డినేటర్ దామెర శ్రీనివాస్ అన్నారు.మఠంపల్లి మండలం మట్టపల్లి రజక సత్రం లో ఆదివారం జిల్లా రజక ఎంప్లాయిస్ యూనియన్ మట్టపల్లి రజక సత్రం కమిటి ఆధ్వర్యంలో ఇటీవల వివిధ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన,పదోన్నతులు ఉత్తమ అవార్డులు పొందిన రజక ఉద్యోగులను ఘనంగా శాలువా మెమెంటో తో సన్మానించారు.ఉద్యోగాలు సాధించిన వాళ్లు ఉద్యోగ బాధ్యత సమాజ సేవ కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో మట్టపల్లి రజక సత్రం కమిటి అధ్యక్షులు పిలుట్ల కృష్ణయ్య రజక





ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ దామెర శ్రీనివాస్,జిల్లా అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ రజక సంఘం నాయకులు గూడెపు శ్రీనివాస్,పిళ్ళుట్ల శ్రీనివాస్,సట్టు నాగేశ్వరరావు, ఇందిరాల వెంకటేశ్వర్లు, పొనుగోటి కోటయ్య,రేపాకుల కోటయ్య దుగ్గివర్మ చిక్కుల్ల లింగయ్య ఉద్దగిరి శ్రీనివాస్, రజక సంఘ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.



# నెస్ట్ చిల్డ్రన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం





## చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో

### అన్ని రకాల అత్యాధునిక సదుపాయాలు

### నూతన టెక్నాలజీ తో అత్యవసర, సేవలు

### డాక్టర్ నితీష్ , స్నేహ

**నల్గొండ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)**

నల్లగొండ పట్టణంలో చిన్నారులకు కార్పొరేట్ స్థాయి వైద్యం, అత్యాధునిక సదుపాయాలతో అందించడమే మా నెస్ట్ న్యూ బ్రాన్ చిల్డ్రన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మా లక్ష్యమని డాక్టర్ నితీష్, డాక్టర్ స్నేహ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన నెస్ట్ న్యూ బ్రాన్ చిల్డ్రన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆదివారం అనురాగ్ చిల్డ్రన్ హాస్పిటల్ డాక్టర్ సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన ఈ హాస్పిటల్లో నైపుణ్యం కలిగిన వైద్య సిబ్బందితో చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ స్థాయి చిన్నపిల్లల హాస్పిటల్ ను నల్లగొండలో ప్రారంభించడం ఎంతో శుభ పరిణామం అన్నారు. చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు రక్త సేకరణ, స్కానింగ్, ఆక్సిజన్, బరువు పెంచడం వంటి అత్యాధునిక పరికరాలతో వైద్యం అందించి చిన్నారుల కు ప్రాణ రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నల్లగొండ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఐఎంఏ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. పుల్లారావు మాట్లాడుతూ విదేశాల్లో వైద్యం అందించి హైదరాబాదులో ఉండకుండా నల్లగొండలో స్థిరపడి ఇక్కడే హాస్పిటల్ నిర్మించి పిల్లలకు వైద్య సేవలు అందించడం గర్వకారణం అన్నారు. వీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని చెప్పారు. నూతన టెక్నాలజీ తో నిర్మించిన ఈ హాస్పిటల్ లో అత్యవసర, సేవలు అందించనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ మాజీ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి, డాక్టర్లు రమేష్, సుబ్బారావు, నితీష్, విశ్వ జ్యోతి, రాఘవేంద్ర రెడ్డి, కీర్తి, రవికుమార్, వీరారెడ్డి, ఐఎంఏ నీలగిరి డాక్టర్లు, పేరా మెడికల్ సిబ్బంది, శశి ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

# తారా టీ స్టాల్ బ్రాంచ్ 2 ప్రారంభించిన ఎమ్మెల్యే





**కోదాడ టౌన్, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలో పేరుందిన తారా టీ స్టాల్ యాజమాన్యం 2వ బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో నూతనంగా అన్ని హంగులతో ఏర్పాటు చేసిన తారా టీ స్టాల్ అండ్ బేకర్స్ రెండవ బ్రాంచ్ ను నిర్వాహకులు అజార్ బాబాతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కోదాడలో గత అనేక సంవత్సరాలుగా తారా టీ స్టాల్ అండ్ బేకర్స్ యాజమాన్యం వారు ప్రజలకు నమ్మకమైన సేవలందిస్తూ అందరి ఆదరాభిమానాలు పొందారాని ఇదే నమ్మకంతో వినియోగదారులకు సేవలు అందించి వ్యాపారాన్ని విస్తరించుకోవాలన్నారు. అజార్ బాబా తాను ఉపాధి పొందుతూ ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఆయనను అభినందించారు. త్వరలో హుజూర్నగర్ లో సైతం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కందుల కోటేశ్వరరావు, షఫీ, అతోహర్, సోయల్, పాశి, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# రెండు కర్రల సాము అవసరం

**బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం కాగల అవకాశాలపై దృష్టి ఎంత అవసరమో, సంస్థాగతంగా, పాలనాపరంగా స్వయంగా తనలో చోటుచేసుకున్నాయనుకునే లోటుపాట్లను సవరించుకోవటం కూడా అంతే అవసరం. ప్రజలు ఈ రెండింటినీ గమనిస్తారు. కాంగ్రెస్ తన హామీలు అమలుపరుస్తున్నదా లేదా? పరిపాలన సజావుగా సాగుతున్నదా లేదా? అని ఒక కంట చూస్తారు. ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌లో దిద్దుబాటుకు సంబంధించి జరుగుతున్నదేమిటో కూడా మరో కంట గమనిస్తారు. కనుక బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ వైఫల్యాలుంటే వాటిని ఎత్తిచూపుతూనే, తనను తాను సరిదిద్దుకోవటం ద్వారా మాత్రమే ప్రజల విశ్వాసం తిరిగి పొందగలదు.**

కాంగ్రెస్ కుప్పలుతెప్పలుగా ఇచ్చిన హామీల అమలు అసాధ్యమని, అందుకు అవసర మైన ఆర్థిక వనరులు రాష్ట్రానికి లేవనే మాట నిపుణుల నుంచి బలంగా వినవస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాల అమలుకే నిధులు బొటాబొటిగా ఉండేవి. కాగా, కాంగ్రెస్ పార్టీ ఆ పథకాలను కొనసాగించటమే గాక వాటిలో కొన్నింటి కోసం మరింత ఖర్చు చేయగలమని చెప్పింది. ఉదాహరణకు రైతుబంధు. అదిగాక అనేక కొత్త పథకాలు ప్రకటించింది. ఉదాహరణకు వ్యవసాయ కూలీలకు సొమ్ము. ఆరు గ్యారంటీలు కాక మరికొన్ని డిక్లరేషన్లు కూడా ఉన్నాయి. ఇట్లా అన్నింటికి కలిపి అయ్యే మొత్తం అసలు రాష్ట్ర బడ్జెట్‌నే మించిపోగలదని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదంతా విఫలమైనట్టయితే ప్రజల్లో అసంతృప్తి తీవ్రస్థాయిలో ఏర్పడగలదని ఎవరైనా చెప్పగలరు. ఇదంతా గాక కాంగ్రెస్‌లో గ్రూపు కలహాలు, రాజకీయ అస్థిరత అన్నది మరొక అంశం. అందువల్ల పరిపాలనపై ప్రభావం ఉన్నా లేకపోయినా, ప్రజలు మెచ్చుకోగల పరిస్థితి కాదది. వారు దానిని ఇంతకాలం బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉండిన స్థితితో పోల్చి చూస్తారు. అయినా వారికి హామీల అమలు, అభివృద్ధే ప్రధానమవుతాయి. కనుక బీఆర్ఎస్ పార్టీ ఈ పరిస్థితులను గమనిస్తూ, అందులో ప్రజలకు, రాష్ట్రానికి నష్టం చేయగలవాటిని, కాంగ్రెస్ హామీల రీత్యా ప్రజలను నిరాశపరచగలవాటిని ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతుండ వలసిందే. ఇదంతా ఒక చేత చేసే ఒక కర్రసాము. అయితే గుర్తించవలసిందేమంటే, కేవలం ఒక కర్రసాము వల్ల బీఆర్ఎస్‌కు తిరిగి గెలుపు లభించటం కష్టం. పరిస్థితులు అంతగా కలసివస్తే, నెగెటివ్ ఓటు గణనీయంగా పెరిగితే సాధ్యం కావచ్చు. కానీ, తేలిక కాదు. ఎందుకంటే, ప్రజలు బీఆర్ఎస్ గురించి, 'వీళ్లు మాత్రం మారిందేమిటి?' అన్నా అనవచ్చు. అటువంటి భావన ఏర్పడితే, కాంగ్రెస్‌పై గల నెగెటివ్ ఆలోచన అదృశ్యం కాకున్నా కొంత తగ్గే అవకాశం ఉంటుంది. కాంగ్రెస్ విఫలమైతీరుతుందని, అప్పుడు అవకాశం తిరిగి తమకు ఆటోమేటిక్‌గా రాగలదని బీఆర్ఎస్‌లో కొందరు ఆశిస్తుండవచ్చు. పైన చెప్పినవన్నీ ముఖ్యంగా వారు ఆలోచించవలసిన విషయాలు. రాగలకాలంలో జరగవలసింది, కాంగ్రెస్ వైఫల్యాల మాట ఎట్లున్నా ఎట్లుండకపోయినా, మౌలికంగా బీఆర్ఎస్ పటిష్ఠంగా మారి, లోటుపాట్లను తొలగించుకొని, తిరిగి ప్రజల విశ్వాసాన్ని వెనుకటి స్థాయిలో పొందటం. అది రెండవ చేతితో చేసే రెండవ కర్రసాము అవుతుంది. అట్లా కాకుండా కేవలం కాంగ్రెస్ వైఫల్యాలపై దృష్టిపెట్టి అది జరిగితేనే తిరిగి అధికారానికి రావాలనుకోవటం పెద్ద తప్పు అవుతుంది. ఈ సారి ఎన్నికల ఫలితాలను యథాతథంగా పరిశీలించినప్పుడు, బీఆర్ఎస్‌కు లభించిన ఓట్లు, సీట్లు గణనీయమైనవే. అదెంత వాస్తవమో అవి 2018తో పోల్చినప్పుడు బాగా తగ్గాయన్నది కూడా అంతే వాస్తవం. ఇది ఒకటి కాగా పార్టీ గెలుపోటములతో నిమిత్తం లేకుండా ముఖ్యమంత్రి స్థానానికి కేసీఆరే ఇప్పటికీ మాటలు గమనార్హం.